# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏ.పి లిమిటెడ్
## కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్:తిరుపతి.

@@@

మెమో. నెం.సి.జి.యం/ట్రైనింగ్/జి.యం/ఇ.ఇ/జేఏ.ఓ/డి.నెం.167 /24, తేది.03 -08-2024.

విషయం:- ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ - కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్:తిరుపతి ఉద్యోగులకు ట్రైనింగ్ శిక్షణకొరకు పలు సూచనలు – గురించి

-000-

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏ.పి లిమిటెడ్, తిరుపతి పరిధిలోని అన్ని జిల్లాల విద్యుత్ ఉద్యోగులకు ఎ. పి. ఎస్. పి. డి. సి. ఎల్ కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్,తిరుపతి వారి ఆధ్వర్యంలో నైపుణ్యం కలిగిన దేశీయ, విదేశీయ పరిజ్ఞానంతో అనుభవం గడించిన శాఖపరమైన విద్యుత్ అధికారులు మరియు జాతీయ , అంతర్జాతీయ అధ్యాపకులచే ఉత్తమ శిక్షణ అందిస్తుంది . విద్యుత్ సంస్థఉద్యోగుల పని తీరు మరియు నైపుణ్యాన్ని మెరుగుపరచుటకు, వివిధ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లలో ఉద్యోగులకు శిక్షణ ఇచ్చుట కొరకు ప్రతి ఏడాది :- ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ - కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్:తిరుపతి అధిక మొత్తం లో ఖర్చు చేస్తుంది. విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు అనగా (**ఇంజనీరింగ్, అకౌంట్స్ మరియు పి & జి**) వారికి ట్రైనింగ్ లో ఉత్తమ శిక్షణ ను భోదించి నైపుణ్యం కలిగిన ఉద్యోగులుగా తీర్చి దిద్దాలనేది కంపెనీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం . ఉద్యోగులు శిక్షణ ద్వారా నైపుణ్యం సాధించి కంపెనీ ఆర్థికాభివృద్ధికి దోహదపడతారనేది విద్యుత్ సంస్థ ఆకాంక్ష.

కావున ట్రైనింగ్ శిక్షణ కొరకు పంపబడుతున్న ప్రతి విద్యుత్ ఉద్యోగి విధి నిర్వహణలో ట్రైనింగ్ శిక్షణ కూడా ఒక భాగంగా, బాధ్యతగా భావించి హాజరు కావలెను. విద్యుత్ రంగం లో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కంపెనీ లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఆ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. అందుకు **ఎ . పి. ఎస్. పి. డి. సి. ఎల్ కార్పొరేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్,తిరుపతి వారు** ఎప్పటికప్పుడు ఉద్యోగులకు కొత్త తరహా మెలకువులతో ట్రైనింగ్ లో శిక్షణ అందించడానికి డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసి నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే సులభతరంగా ఉద్యోగులకు శాఖాపరమైన విషయ పరిజ్ఞానంతో వారికి అర్థమయ్యే రీతిలో ఉత్తమశిక్షణ అందజేస్తుంది.

కాని కంపెనీ పరిధిలో వివిధ జిల్లాల నుంచి శిక్షణ కొరకు పంపబడుతున్న కొందరు ఉద్యోగులు అకారణం గా ట్రైనింగ్ కు గైర్హాజరవుతున్నారు. సదరు ఉద్యోగి గైర్హాజరు కారణం గా ఆ ఉద్యోగే కాకుండా, సంస్థ కు కూడా ఎంతో నష్టం వాటిల్లుతుంది.

కాబట్టి విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ట్రైనింగ్ కు తప్పక హాజరు కావలెను. ట్రైనింగ్ కొరకు పంపగోరు ఉద్యోగులను వారి సంబధిత అధికారులు తప్పనిసరిగా పంపవలెను. అకారణంగా హాజరు కాని ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు కార్పొరేట్ ఆఫీస్ ఉన్నతాధికారులు తీసుకుంటారని వారికి వివరంగా తెలియజెప్పి ఉద్యోగులను ట్రైనింగ్ కు పంపవలెను.

Contd .. (2)

" విద్యుత్ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి సుశిక్షితుడు కావాలనేది సంస్థ యొక్క ఆకాంక్ష, అందుకు ప్రతి ఒక్క ఉద్యోగి సంస్థ ఇచ్చే ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు హాజరై సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించవలసినదిగా కోరుచున్నాం ".

**సదరు విద్యుత్ ఉద్యోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో శిక్షణ పొందడం వలన కలిగే ప్రయోజనాలు:-**

1) ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో శిక్షణ పొందిన సదరు ఉద్యోగి సంస్థ లో సమర్థవంతంగా పని చేయగలుగుతాడు.
2) భవిష్యత్తులో ఉద్యోగి పదోన్నతి పొందిన యెడల ఉద్యోగి తీసుకున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షణలన్నియు అతనికి ఎంతో ఉపకరిస్తాయి .
3) ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో శిక్షణ పొందిన సదరు ఉద్యోగి ఒకరి మీద ఆధార పడక ఆఫీస్ లో తన పని ఎటువంటి ఆటంకం, ఒత్తిడి లేకుండా నిరాటంకంగా పని చేయగలుగుతాడు.
4) ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో శిక్షణ పొందిన సదరు ఉద్యోగి తన సర్వీస్ లో ఉన్నంత కాలం సక్రమంగా తన విధులు సక్రమంగా నిర్వహిస్తాడు.
5) సంస్థ లో పని చేసే ప్రతి ఒక్క ఉద్యోగి వివిధ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ లో పాల్గొంటే, వారు నైపుణ్యం సాధించడమే గాక , సంస్థ పురోభివృద్ధికి పూల బాటలు వేస్తారు .

" ఉద్యోగుల నైపుణ్యాన్ని మెరుగుపరచడం కోసం , సంస్థ అభివృద్ధి కొరకు కార్పొరేట్ ట్రైనింగ్ఇన్స్టిట్యూట్ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ ,తిరుపతి" వారు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు"

చీఫ్ జనరల్ మేనేజర్
ట్రైనింగ్&ఎస్.ఏ.బి.ఎల్
కార్పొరేట్ ఆఫీస్:తిరుపతి

To
సూపరింటెండింగ్ ఇంజినీర్స్/ఆపరేషన్/తిరుపతి,కడప,నెల్లూరు,అనంతపురం&కర్నూలు
గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి సమర్పించడమైంది
గౌరవ డైరెక్టర్/టెక్నికల్ & హెచ్.ఆర్.డి ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి సమర్పించడమైంది
గౌరవ డైరెక్టర్/ఫైనాన్స్ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి సమర్పించడమైంది
నకలు చీఫ్ జనరల్ మేనేజర్,హెచ్.ఆర్.డి/ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్/కార్పొరేట్ ఆఫీస్/తిరుపతి.
నకలు చీఫ్ జనరల్ మేనేజర్,/ఫైనాన్స్/ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్/కార్పొరేట్ ఆఫీస్/తిరుపతి
నకలు చీఫ్ జనరల్ మేనేజర్/,రెవెన్యూ/ ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్/కార్పొరేట్ ఆఫీస్/తిరుపతి
నకలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/ ట్రైనింగ్/పి& యం.యం/కార్పొరేట్ ఆఫీస్/తిరుపతి